మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గురజాల జగన్ మోహన్ చారిటబుల్ ఫౌండేషన్ తరఫున స్థానిక పిసిఆర్ కాలేజ్ దగ్గర వినాయక పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టితో నిర్మితమైన వినాయక విగ్రహాలను తెలుగుదేశం పార్టీ మాజీ శాసన మండలి సభ్యులు దొరబాబు, ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు కలసి పంపిణీ చేయడం జరిగింది. రాజశేఖర్, సుధాకర్ నాయుడు, నగర మాజీ యువత అధ్యక్షుడు వినయ్‌చౌదరి, ట్రస్ట్ సభ్యులు ఆర్ఎస్ నాయుడు, కుమార్ చౌదరి, హర్ష చౌదరి, లోకేష్‌రెడ్డి, లక్ష్మిపతి చౌదరి పాల్గొన్నారు.

అమూల్ సరే.. మా పరిస్థితి ఏమిటి..?

చితికిపోతున్న 'విజయ' బతుకులు

కనికరించాలంటున్న కార్మిక కుటుంబాలు

వేతన బకాయిల కోసం దీక్షలు..

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

అమూల్ డెయిరీ ఎదుట మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్:

దక్షిణ భారతదేశంలో ఓ వెలుగు వెలిగిన విజయ సహకారం డెయిరీని తెరిపిస్తాం.. నడిపిస్తాం.. కార్మికులను ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకొచ్చిన మాటలు నీటి మూటలేనని తేలిపోయాయి. గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ సంస్థకు 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చేదం సహకార విజయ డెయిరీ పేరు మారింది. ఆస్థానంలో అమూల్ వచ్చి కూర్చుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాటపై నమ్మకం పెట్టుకున్న కార్మికుల నమ్మకాలు సన్నగిల్లిపోయాయి. విజయ సహకార డెయిరీ ఇక లేదు. బకాయి జీతాలైనా ఇస్తారని ఆశపడ్డ కార్మికులు బకాయిలు చెల్లింపుపై ఆశలు పెట్టుకున్నారు. స్వయంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయ డెయిరీకి రూ.20 కోట్లు, చిత్తూరు సహకార షుగర్ ఫ్యాక్టరీ రూ.32 కోట్లు ప్రభుత్వం నుండీ ఇస్తామని ప్రకటించడంతో తమకు రావాల్సిన బకాయిలు వస్తాయనే ఆశతో కళ్ళుకాయలు కాసేలా విజయ డెయిరీలో పని చేసిన 140 కార్మిక కుటుంబాలు తమ ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించి ఈ మొత్తం మంజూరు చేసిందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు చెల్లించారు. డెయిరీ కార్మికులకు మాత్రం మొడిచేయి మిగిలింది. పరిస్థితి తిరిగీ మొదటికొచ్చింది. ఇదేదయ్యా అంటూ ఈ ఏడాది జూలై 4వ తేదీ అమూల్ డెయిరీ శంఖుస్థాపన చిత్తూరుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నించేందుకు సిద్ధమైన కార్మిక కుటుంబాలను పోలీసులు అడ్డుకొని చిత్తూరు నగర శివార ప్రాంతాల్లో వాహనాల్లో ఎక్కించుకొని వదిలేంత వరకు రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని అర్థం చేసుకొనేందుకే సమయం పట్టింది.

20 ఏళ్లుగా నిరీక్షణ.. 21 మంది కార్మికులు మృతి...

ఉన్నఫలంగా అప్పటి వరకు లాభాల్లో ఉన్న సహకార డెయిరీ 2002 ఆగస్టు 31వ తేదీన లాక్‌డౌన్ ప్రకటించి నాటికి డెయిరీలో పనిచేస్తున్న కార్మికులు 400మందికి పైనే డెయిరీ మూతపడ్డంతో దిక్కుతోచని స్థితిలో అనేక మంది కార్మికులు వీఆర్ఎస్ తీసుకొని ఇక చాలనుకొని వివిధ వృత్తుల్లోకి వెళ్లిపోయారు. అయితే 140 మంది కార్మికులు నాటి నుంచి నేటివరకు కోటి ఆశాలో ప్రభుత్వం మారకపోతుందా... డెయిరీ పునఃప్రారంభించక పోతారా అంటూ ఎదురుచూస్తూ ఆందోళనలు, నిరసనలతో తమ కష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తునే వచ్చారు. పెనుమూరు మండలానికి చెందిన రైతు వెంకటాచలం నాయుడు ఒంటిపై చొక్కా, కాళ్లకు చెప్పులు తెదించి నాటి నుండీ నేటి వరకు శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తూ ఉన్నారు. ఈ 20ఏండ్లలో డెయిరీ పునఃప్రారంభం కోసం పోరాడుతున్న కార్మికుల్లో 21మంది మృతువాత పడ్డారు. వీరి కుటుంబాలు నేటికీ వేతన బకాయిల కోసం పోరాటాన్ని సాగిస్తున్నాయి.

వేతన బకాయిల కోసం రిలే దీక్షలు..

విజయ సహకార డెయిరీలో పనిచేసిన కార్మికుల కుటుంబాలు తమ వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ప్రస్తుత అమూల్ డెయిరీ నాటి విజయ సహకార డెయిరీ ఎదుట రిలేదీక్షలు చేస్తున్నారు. శనివారానికి కార్మికుల రిలేదీక్షలు నాలుగోరోజుకు చేరుకుంది. నాలుగో రోజు ప్రభుత్వతీరును నిరశిస్తూ మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సెక్షన్ 69 ఎపి కార్పొరేషన్ సర్వీసెస్ యాక్టు 1964 ప్రకారం తమకు చట్టపరం రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. భర్తలు చనిపోయిన మహిళలు, వయసు మీదపడ్డ వృద్ధులు తమకు రావాల్సిన వేతన బకాయిల కోసం తాడోపేడు తేచ్చుకొనేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామంటూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూన్నారు. కోట్ల రూపాయలు విలువ చేస్తే విజయ సహకార డెయిరీ ఆస్తులను అమూల్ సంస్థకు కట్టి తమ బకాయిల చెల్లింపు విషయంలో ఇంత నిర్లక్ష్యం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.

కనికరించడయ్యా....

- వళ్ళమ్మ, విజయ డెయిరీ కార్మికుడి భార్య

నా భర్త ఆరేళ్ళ క్రితం చనిపోయాడు. బకాయి వేతనం వస్తుందని ఎన్నో ఆశలతో ఎదరు చూసిన నాభర్త మునస్వామి చనిపోయాక ప్రభుత్వం నాభర్తకు రావాల్సిన వేతనం ఇస్తుందని ఎదురు చూస్తున్నాను. పిల్లల చదువులు ఆగిపోయాయి. అప్పులు చేసి ఇద్దరు అడపిల్లలకు పెండ్లి చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం వేతన బకాయి చెల్లిస్తే ఊరటగా ఉంటుంది.

మా జీవితాలు చితికిపోయాయి

- మీనా, విజయ డెయిరీ కార్మికుడి భార్య

నా భర్త ఇటీవల చనిపోయారు. తనకు విజయ డెయిరీ నుంచి వేతనం రావాల్సి ఉంది. దాదాపు రూ.90 వేలకు పైనే విఆర్ఎస్ తీసుకోకుండా ఎదురుచూశాం. జగన్ ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందని ఆశపడ్డాం. మాకు రావాల్సిన బకాయిల కోసం అమూల్ డెయిరీ ముందుకు వస్తే వెళ్లగొడుతున్నారు.

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

జిల్లాలో 7,091 మందికి రూ. 10.65 కోట్ల లబ్ధి

చిత్తూరు ఎంపి రెడ్డప్ప

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప పేర్కొన్నారు. శనివారం అర్హులైన కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గానికి చెందిన 45 నుండి 60 సంవత్సరాల వయసు మధ్య గల మహిళలకు 4వ విడత వైఎస్ఆర్ కాపునేస్తం కింద ఒక్కొక్కరికి రూ.15,000లు చొప్పున ఆర్థిక లబ్ధిని తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి ముఖ్యమంత్రి కంప్యూటర్‌లో బటన్‌నొక్కి ప్రారంభించారు. జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చిత్తూరు ఎంపితో పాటు, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు, జేసి పి.శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, స్త్రీశిశుసంక్షేమ శాఖ జోనల్ ఛైరపర్సన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, జెడ్‌పి వైస్‌ఛైర్మన్ రమ్య, లబ్ధిదారులు వర్చువల్‌గా వీక్షించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి అభ్యున్నతికి కషి చేస్తున్నారన్నారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను సామాజిక, రాజకీయంగా, ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారని తెలపారు. జేసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 4వ విడత వైఎస్ఆర్ కాపు నేస్తం కింద అర్హత కలిగిన ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున జిల్లాలో 7,091 మందికి రూ.10.65కోట్లు జమ చేశారని తెలిపారు. ఈఆర్థిక సహాయం పొందిన మహిళలు ఆర్థిక స్వావలంభన పొంది వారి కుటుంబంలో ఆర్థికంగా పరిపుష్టత సాధించేందుకు కషి చేయాలన్నారు.

నియోజకవర్గాల వారీగా ...

చిత్తూరు నియోజకవర్గంలోని 943 మంది లబ్ధిదారులకు రూ.1.41కోట్లు, జిడి నెల్లూరు నియోజకవర్గంలోని 912మంది లబ్ధిదారులకు రూ.1.37కోట్లు, కుప్పం నియోజకవర్గంలోని 810 మంది లబ్ధిదారులకు రూ.1.22 కోట్లు, నగరి నియోజకవర్గంలోని 246 మంది లబ్ధిదారులకు రూ.0.37 కోట్లు, పలమనేరు నియోజకవర్గంలోని 1285మంది లబ్ధిదారులకు రూ.1.93కోట్లు, పుంగనూరు నియోజక వర్గంలోని 1704 మంది లబ్ధిదారులకు రూ.2.56 కోట్లు, పూతలపట్టు నియోజకవర్గంలోని 1,191 మంది లబ్ధిదారులకు రూ.1.79కోట్లు మొత్తం 7,091 మంది లబ్ధిదారులకు రూ.10.65 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు.

కాపునేస్తం లబ్దిదార్లకు మెగా చెక్కును అందజేస్తున్న ఎంపి రెడ్డప్ప

ధర్మప్రచార మాసోత్సవాలు ప్రారంభం

ప్రచార రథాన్ని ప్రారంభించిన మంత్రి రోజా

ధర్మ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

ప్రజాశక్తి- ఐరాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మ ప్రచార పరిషత్, వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో ధర్మప్రచార మాసోత్సవాలు శనివారం కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ప్రచార రథాన్ని మంత్రి రోజా, ఎంఎల్‌ఏ ఎంఎస్. బాబులు ప్రారంభించారు. ప్రచార రథం నెలరోజుల పాటు చిత్తూరు జిల్లాలోని మారుమూల గ్రామాలు, వెనకబడిన ప్రాంతాలు విస్తతంగా ధర్మప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా మంత్రి ఆర్కే రోజా, ఎంఎల్‌ఏ ఎంఎస్ బాబు అతిథి గహం నుండి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారి అభిషేకంసేవలో పాల్గొన్నారు. ఆస్థాన మండపంలో మంత్రి హిందూ సనాతన ధర్మం, ధర్మప్రచార పరిషత్ కార్యక్రమంపై మాట్లాడటం జరిగింది. వివిధ సాంస్కతి కార్యక్రమాలు, నడుమ ఆలయ మాడవీధుల్లో ప్రచారరథాన్ని ఊరేగింపుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, దేవదాయశాఖ, వేదాంతం రాజగోపాల్ చక్రవర్తి, బోర్డు సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, ప్రతిమ, తిరుపతి ఆర్‌జెసి సాగర్ బాబు, చిత్తూరు ఏసి.ఏకాంబరం, ఐరాల ఎమ్మార్వో, కానిపాకం ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రోడ్డు పనుల పరిశీలన

స్మార్ట్ రోడ్లను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో గాంధీ విగ్రహ కూడలి నుంచి షర్మన్ పాఠశాల వరకు చేపడుతున్న స్మార్ట్ రోడ్డు పనులను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. కమిషనర్ శనివారం ఉదయం కొంగారెడ్డిపల్లి పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించి, రోడ్డు వెడల్పు చేసే పనులకు సంబంధించి ఆక్రమణలను తొలగించాలని ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. స్మార్ట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి చేపట్టాల్సిన పనులపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఏసీపీ రామకష్ణుడు, ప్రణాళిక విభాగం అధికారులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం..

ప్రజా'దృష్టి'

జిల్లాలో రోజురోజుకీ ప్రజాస్వామంపై దాడి పెరుగుతోంది. ప్రజాస్వామ్యాన్ని అందరూ కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలు, ప్రజాహక్కులు కాపాడుకొనేందుకు ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, మేదవులు, కార్మిక, కర్షకులతో పాటు సామాన్య జనం తమ గళాన్ని వినిపిచాల్సిన సమయం ఆసన్నమైంది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు ప్రతిపక్షాలు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం అండతో జిల్లాలో కూడా పోలీస్ యంత్రాంగం రకరకాల పద్ధతుల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. మొన్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరులో జరిగిన అల్లర్లు సాకుగా చూపి జిల్లాలో నిన్నటి వరకు పోలీసులు సామాన్య కార్యకర్తలను కూడా ఇబ్బందులకు గురిచేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాసమస్యలను ఎవరైనా ప్రస్తావించొచ్చు. అయితే అధికారపార్టీ సమనయం పాటించాల్సింది పోయి రెచ్చిపోతూ ఎదురుదాడలకు దిగుతూ రాజ్యాంగ విరుద్ధంగా వివరిస్తున్నది. ఈ ఘటనలు మరవకముందే చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి చేశారని అతి దారుణంగా అరెస్టు చేసిన తీరు మనం చూసిందే.

తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారం ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చు. ఆ పద్ధతులో తీసుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే కక్ష సాధింపుచర్యలో భాగంగా అరెస్టు చేసిన తీరును అందరూ ఖండించారు. అరెస్టుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీ వారి కార్యకర్తలకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఆ పిలుపులను జిల్లాలో అమలు చేయడానికి కార్యకర్తలు ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో జిల్లా పోలీసు అధికార యంత్రాంగం చేస్తున్న హడావుడి అంతా ఇంత కాదు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతిఒక్కరికి ఉంది. ఎవరికి ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న సందర్భంలో జిల్లాలో అధికార పార్టీ అండతో పోలీసులే దౌర్జన్యం చేస్తూ సామాన్య ప్రజానీకానికి కూడా ఇబ్బంది కలుగజేస్తుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి వాక్ స్వాతంత్రం హక్కు ఉంది. అలాంటి హక్కును కాపాడాల్సిన పోలీసులే దానిని భగ్నం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాసంఘాలు ప్రజలు ప్రశ్నిస్తుంటే జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ 144 సెక్షన్, 30 యాక్ట్ పేరుతో ఎవరు వీధిలోకి రాకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. మరి ఆంక్షలు ప్రతిపక్ష పార్టీల వారికే వర్తిస్తాయా ఇవి అధికార పార్టీ వారికి వర్తించవా అని సామాన్య ప్రజలు కూడా ప్రశ్నిస్తున్న సందర్భం ఉంది.బంద్ వారు చేయవచ్చు. ఇతరులు చేయకూడదు. చట్టం తన పనితాను చేసుకుపోతుందని చెప్తున్నారు తప్ప ఆ చట్టం అధికార పార్టీలకు చుట్టంగా మారిపోతున్నది. ఎవరు అధికారంలో ఉంటే వారికి మద్దతుగా కొందరు పోలీస్ యంత్రాంగం మాట్లాడడం సరైనది కాదు. తప్పు చేసిన వారిని ఎవరినైనా శిక్షించవచ్చు అయితే దానిని అడ్డం పెట్టుకొని సామాన్యులపై కూడా ఉక్కుపాదం మోపడం ఏమిటి. జిల్లాలో 31 మండలాల్లో ప్రజాసమస్యలపై ఎవరు మాట్లాడిన వారిపై కేసులు పెట్టే పరిస్థితి ఉంది. నిరసన తెలుపుకోవడానికి అనుమతులు కూడా ఇవ్వని పరిస్థితి. చిత్తూరు జిల్లా కేంద్రంలో ఎప్పటి నుంచో ఆనవాయితీ ప్రకారం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేవారు. అయితే ప్రస్తుతం పోలీసులు ఎక్కడో జన సమూహం లేని ప్రాంతంలో నిరసన చేసుకొండని హుకుం జారీ చేయడం ఏమిటి. దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి జిల్లాలో అనే చోట్ల నెలకొంది.

జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి, జీడి నెల్లూరు, పుంగనూరు నియోజకవర్గాలలో ప్రతిపక్షాలను ఎవర్ని మాట్లాడనీయకుండా పరిస్థితి ఉంది. పుంగనూరు పరిస్థితి అయితే మరీఘోరం. ఈ నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్న అక్కడ ఎవరు ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారు. జిల్లాలో ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న విధానాలను ఎదుర్కోవడానికి ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు అని రాజకీయ పక్షాలు ఐక్యంగా కలిసి రావాలి. ఇప్పటికైనా జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురై కాలగర్భంలో కలిసిపోవాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

- విజిఆర్

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

సకల దేవతలకు ఆహ్వానం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి వార్షిక బ్రహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు టీడీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. రెండు లక్షల మంది భక్తులు వీక్షించేలా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇచ్చేలా బ్రహ్మోత్సవాలను వేడుకగా జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజులు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో 1.30లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లతో పాటు సర్వదర్శనం భక్తులకు 24 వేల ఉచిత దర్శన టికెట్లు టీటీడీ అందించనుందని తెలిపారు. అలాగే.. నడకదారిలో ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో బ్రేక్ దర్శనాలకు, సిఫారసు లేఖలను అనుమతించబోమని ఇప్పటికే టీటీడీ స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే మాడవీధుల్లో రంగవల్లులను టీటీడీ తీర్చిదిద్దామని.. గ్యాలరీల్లో ఉండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

పుట్టమన్నులో నవధాన్యాలను..

తిరుమలలో సెప్టెంబర్ 18 నుంచి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17న రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వైఖానస ఆగమ శాస్త్రాన్ని అనుసరించి అంకురార్పణం జరగనుంది. ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీవిష్వక్సేనుల వారు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం ఆలయంలో భూమాతకు ప్రత్యేకపూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటి వాటికి మొలకలొచ్చే వరకు నీరు పోస్తారు. ఆ తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు.

రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు

18వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య మీనలగ్నంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

వాహన సేవల వివరాలివీ..

18న రాత్రి 9గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు 7 తలల స్వర్ణ శేషవాహనంపై (పెద్ద శేషవాహనం) మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు. 19న ఉదయం 8 గంటలకు 5 తలల చిన్నశేష వాహనంపై, రాత్రి 7గంటలకు శ్రీమలయప్పస్వామి వారు వీణాపాణియై హంస వాహనంపై సరస్వతీమూర్తి అవతారంలో దర్శనమివ్వనున్నారు. 20న ఉదయం 8 గంటలకు సింహ వాహనంపై, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనంపై ఊరేగుతారు. 21న ఉదయం 8 గంటలకు శ్రీమలయప్ప స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి కల్పవక్ష వాహనంపై, రాత్రి 7గంటలకు సర్వభూపాల వాహనంపై భక్తులకు అభయమిస్తారు. 22న ఉదయం 8 గంటలకు శ్రీవారు మోహినీ రూపంలో శంగారరసాధి దేవతగా దర్శనమిస్తారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనంలో ఊరేగుతారు. 23న ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు రాముని అవతారంలో తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగుతారు. సాయంత్రం 4 గంటలకు శ్రీనివాసుడు స్వర్ణరథంపై, రాత్రి 7గంటలకు గజవాహనంపై తిరువీధుల్లో విహరిస్తారు. 24న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై, రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. 25న ఉదయం 6.55 గంటలకు శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అదే రోజు రాత్రి 7గంటలకు స్వామివారు అశ్వవాహనంపై విహరిస్తారు. 26న ఉదయం 6 గంటలకు చక్రస్నానాన్ని, రాత్రి 7గంటలకు బంగారు తిరుచ్చి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ధ్వజావరోహణాన్ని శాస్త్రోక్తంగా చేపడతారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

నిబంధనలకు లోబడి వినాయక ఉత్సవాలు

కట్టమంచి చెరువులో నిమజ్జనాలు : ఆర్‌డిఓ రేణుక

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ రేణుక

ప్రజాశక్తి- చిత్తూరు: వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో అధికారుల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని చిత్తూరు ఆర్‌డిఓ రేణుక అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో వినాయకచవితి ఉత్సవాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి తీసుకుని పట్టణంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, విద్యుత్ తీగలు చూసుకుని, రోడ్లు దెబ్బతినకుండా, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలన్నారు. పట్టణ పరిధిలో కట్టమంచిచెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని, 21వ తేదీ వరకు నిమజ్జన సౌకర్యం కల్పించడం జరుగుతుందని, వినాయక నిమజ్జనం సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ ప్రక్రియను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, పోలీసులు మైక్‌లు అనుమతి, నిమజ్జన సమయంలో విగ్రహాల రాక సమయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐలు విశ్వనాథరెడ్డి, నిత్యబాబు, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారి శేషాద్రి రెడ్డి, గోవర్ధన్, నగర పాలిక అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్, ఆర్టీసీ డిపో మేనేజర్ రూప, ఫైర్, అధికారులతో నగర వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఆట్లూరు శ్రీనివాసులు, రామ్‌భద్ర తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేనేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి నాడు-నేడు పనులను నాణ్యతతో వేగవంతంగా నిర్మాణపనులను పూర్తిచేయాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారి అభివృద్ధికి తోడ్పడాలని మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా వండి వడ్డించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషా మసూద్, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి- గంగవరం: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలు నిర్మించడానికి స్థానిక పోలీస్‌స్టేషన్లో అనుమతి పత్రం తప్పనిసరిగా పొందితేనే ఏర్పాటు చేసుకోవాలని సిఐ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనను ఉల్లంఘించి అధిక శబ్దాలతో టపాకాయలు కాల్చడం, డీజే డాన్స్‌లతో ప్రజలను ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మట్టి విగ్రహాలతోనే పండుగలు నిర్వహించాలని ఆయన కోరారు.

నగరి : వినాయక చవితి పండుగ వస్తున్న నేపథ్యంలో శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ సురేష్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా విగ్రహం ఎత్తు, బరువు ఉత్సవం నిర్వహించే తేదీ, నిమజ్జనం తేదీ, వాహనం వివరాలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో తెలియపరచి, కమిటీ వివరాలు అందజేసి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎస్ఐ రాజకుళ్లాయప్ప, పోలీసులు పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలో జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ బి.ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రజలు వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విగ్రహాల కమిటీ వారే జాగ్రత్తలు వహించాలన్నారు. ఉత్సవాలు మూడు రోజుల అనుమతి మాత్రమే ఉంటుందని ఎక్కడ కూడా డీజేలు పెట్టరాదన్నారు. నిమజ్జనం చేసుకునే ప్రాంతంలో జాగ్రత్తగా ఉండే విధంగా కమిటీ సభ్యులే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

గుడిపల్లి: మండలంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ట చేయాలనుకుంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మండల ఎస్ఐ లక్ష్మీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఎలాంటి సమస్య లేకుండా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బైరెడ్డిపల్లి: వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాలలో వినాయక ఉత్సవ కమిటీలు నిర్వాహకులు పోలీసువారి నుండి అనుమతులు తీసుకుని విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనంలో ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించాలని ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

ప్రజాశక్తి- శాంతిపురం :మండలంలోని కర్లగట్ట పంచాయతీ చీమలపల్లి గ్రామ సమీపంలోని వీరభద్రస్వామి ఆలయం వెనుక వైపు బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కోసం గురువారం గుట్టను బ్లాస్టింగ్ చేయగా అదే సమయంలోని మంజునాథ్ రాజేశ్వరి కుమార్తె చైత్ర ఇంటి ముందర చదువుకుంటోంది. బ్లాస్టింగ్‌తో పైకి లేచిన రాళ్లు చిన్నారికి తగిలి తీవ్రంగా గాయపడింది. పాపను చికిత్స నిమిత్తం పీఈఎస్ వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగారు. శనివారం పాప చికిత్స పొందుతూ తుది శ్వాసను విడిచింది. పాప మరణంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు బోరున విలపించారు. కొందరి నిర్లక్ష్యం వల్ల తమ పాప చనిపోయిందని, దీనికి ఏవిధంగా న్యాయం చేస్తారని ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు ముందస్తుగా సమాచారం ఇచ్చివుంటే ఇలా జరిగేది కాదు కదా అంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- పలమనేరు: గ్రామీణ ప్రజలందరూ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఎన్‌హెచ్‌ఎఐ పలమనేరు పట్టణ పరిరక్షణ సమితి వారికి ఆదేశాలను జారీ చేసిన మండల న్యాయసేవ అధికార సంస్థ ఛైర్మన్, సీని యర్ సివిల్ న్యాయమూర్తి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు పట్టణ పరిరక్షణ సమితి వారు పలమనేరు పట్టణం, పరిసర ప్రాంతాలలో ఉన్న కొన్ని సమస్యలపై ప్రాజెక్ట్ డైరెక్టర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, తిరుపతి వారిపై ప్రీ లిటిగేషన్ పిటీషన్ను లోక్ అదాలత్‌లో దాఖలు చేయడం జరిగింది. పలమనేరు పట్టణంలో స్పీడ్ బ్రేకర్స్ రహదారికి ఇరువైపులా మొక్కలను నాటడంపై చర్చించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తిరుపతి బ్రాంచ్ వారు రోడ్లపై ఎక్కువ ఎత్తు ఉన్న స్పీడ్ బ్రేకర్స్‌ను సరిదిద్దుతామని హామీ ఇచ్చారు.

పైపు లీకేజీని చూస్తున్న గ్రామస్తులు

తాగునీరు వృథా!
పట్టని అధికారులు

ప్రజాశక్తి - పాలసముద్రం: మండల కేంద్రమైన వనదుర్గాపురం పంచాయతీ హరిజనవాడ సమీపంలో దాదాపు 200 ఇళ్లకు వెళ్లేలా గేట్‌వాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ గేటు వాళ్ళు 7నెలలుగా మరమ్మతులకు గురవడంతో తాగునీరు వృథాగా పోతోంది. రాత్రి పగలు తేడా లేకుండా తాగునీరు వథాగా పోతున్నాయని అరికట్టాలని గ్రామస్తులు అధికారులకు తెలిపిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. వృథాగా పోతున్న తాగునీటి గేట్ వాల్‌కు మరమ్మతు పనులు చేపట్టకుండా పంచాయతీ అధికారి సర్పంచ్ కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి వృథాగా పోతున్న తాగునీటిని అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని మెదవాడ పోలింగ్ కేంద్రాన్ని డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి భవాని శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా భవానీ మాట్లా డుతూ మండలంలోని ఓటర్ల సౌకర్యం కోసం పార్టీలకు అతీతంగా పోలింగ్ కేంద్రాన్ని మార్చాలని ఉన్నతాధికారుల దష్టికి తీసుకురావడంతో శనివారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. తహశీల్దార్ లోకనాథ పిళ్లై , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- పుంగనూరు: పెట్రోల్ బంకులలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బరాజు అవగాహన కల్పించారు. భగత్ సింగ్ కాలనీలో ఉన్న అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో పెట్రోల్ బంక్ యాజమాన్యం, డెలివరీ బాయ్స్‌కు శనివారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ పరిధిలో ఉన్న పుంగనూరు పట్టణానికి చెందిన పెట్రోల్ బంక్ యాజమాన్యం, డెలివరీ బాయ్స్ కు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంక్‌లో పనిచేస్తున్న డెలివరీ బాయ్స్ కి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలకు వాహనదారులకి పెట్రోలు, డీజిల్ నింపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. ఈ అవగాహన సదస్సులో టిఎన్ నాగిరెడ్డి, పెట్రోల్ బంక్ యజమాన్యం, ఆర్ఆర్ పెట్రోల్ బంక్, మునిశివారం, ఎంఎం పెట్రోల్ బంక్, బత్తులూరి పెట్రోల్ బంకు యజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వినాయక చవితి పండగను పురస్కరించుకొని చిత్తూరు నగరంలోని ప్రయివేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఘనంగా వినాయక చవితి ముందస్తు సంబరాలు శనివారం నిర్వహించారు. విద్యార్థులు చవితి ఉత్సవాల్లో సాంప్రదాయ వస్త్రాలతో మట్టివినాయక విగ్రహాలకు పూజలు చేశారు.

బృందావ న్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో....

స్థానిక బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో శనివారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలతో సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో నిర్వహించిన ఉత్సవాల్లో వినాయక విగ్రహానికి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

విజయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో.....

స్థానిక సుందర రాజపురం విజయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టర్ శైలజమూర్తిలు వినాయక చవితి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. సాంప్రదాయ నృత్యరూపకాలు ఆటపాటలతో విద్యార్థులు అలరించారు.

హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో....

స్థానిక రామ్‌నగర్ కాలనీ శ్రీకృష్ణదేవరాయల వీధిలోని హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో ఘనంగా వినియకచవితి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను డీఈవో, పాఠశాల కరెస్పాండెంట్ శైలజకుమారి అభినందించి బహుమతులు ప్రధానం చేశారు.

వైసిపి మండల కన్వీనర్ ఇబ్రహీం కాన్వార్ ఘనసన్మానం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: నూతనంగా ఎంపికైన వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ ను వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి మండల కన్వీనర్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ తమ దైవం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనపై నమ్మకంతో ఈ పదాన్ని ఇచ్చినందుకు తన జీవితాంతం రుణపడి ఉంటానని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని మంత్రి నమ్మకాన్ని వమ్ము కానీ ఇవ్వనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, శ్రీధర్ బాబు,కరీముల్లా,మస్తాన్, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేపట్టాలి
డాక్టర్ అనిల్ కుమార్

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి ఇంటివద్దనే వైద్యసేవలు అందించే నిమిత్తం నూతనంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ తనిఖీ చేశారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే వైద్యసేవలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రధానంగా విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించే ఉద్దేశం తోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఒక బందంగా వెళ్లి ప్రతి ఇంటిని సందర్శించి ఆ గహంలో ఉన్న వ్యక్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అవసరమైన వారికి మందులు అందించాలని చెప్పారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏ ఒక్క ఇంటిని కూడా తప్పిపోకుండా గ్రామంలో సర్వే చేయాలన్నారు. అలాగే కుటుంబంలోని ప్రతిఒక్కరిని పరీక్షించాలని వారికి ఎలాంటి వైద్యసేవలు అందిస్తున్నారని నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి, వైద్య సిబ్బంది

ఇంటి వద్దకే వైద్యసేవలు

ప్రజాశక్తి- సోమల: ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి చరణ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన సదుంలోని పలు వీధులలోని ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు మాత్రలు అందజేసి మిగిలిన ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి గణపతితో గ్రామ వీధుల్లో ర్యాలీ

ప్రజాశక్తి- నగరి : మట్టి గణపతితో ముడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు టి.మురళీకష్ణ ఆధ్వర్యంలో మట్టి గణపతితో గ్రామవీధుల్లో మట్టిగణపతినే వాడుదాం అంటూ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులఅందరినీ ఆకర్షించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాలకు దేశం యావత్తు సిద్ధమవుతోందన్నారు. పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యత ను కూడా కలిగించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్ర మాన్ని నిర్వహించామన్నారు. పర్యావరణ రక్షణ మన భారతీయ సంస్కృతిలో భాగంగా కొనసాగు తోందన్నారు. ఇది గమనించి పర్యావరణ హానికలిగించే పద్ధతులను విడచి మట్టిగణపతినే అందరూ వినియోగించాలన్నారు. ఈర్యాలీలో ఉపాధ్యాయులు కె.మురళీమోహన్, మునస్వామి, ఆనందమోహన్. శివశంకర్, భారతి, ఝాన్సీ, జయశ్రీ, గోపి పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు

నగరి: స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం నగేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పెట్టి పూజలు చేయాలని, వినాయక చవితి విశిష్టతను తెలియజేశారు. ఆర్ఐ ఆనంద్ కుమార్, ప్రిన్సిపల్ కార్తీక్ ,ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో టిడిపి అధినేత చంద్రబాబు ఎటువంటి నచ్చులేకుండా రాణించారని నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో నియోజకవర్గ థామస్, రాష్ట్ర టిడిపి ప్రభావశీలుల కమిటీ మెంబర్ భీమనేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో వినూత్న రీతిలో అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. వైసీపీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలతో టీడీపీ నేతలు నిరసనను తెలిపారు. చిట్టి బాబు నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఇచ్చిన శిక్షణతో వారికి ఉద్యోగఅవకాశాలు రావడానికి ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ యాదవ్, వెంకటేష్, స్వామిదాస్, నియాజ్ అలీ, జ్యోతిరెడ్డి, ప్రభాకర్‌నాయుడు పాల్గొన్నారు.

కుప్పం: కొత్తపేటలోని 180 బూత్‌లో కుప్పం నియోజకవర్గ దళిత నాయకుడు కన్నన్ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఆయన త్వరలో విడుదల కావాలని శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కుప్పస్వామి మాట్లాడుతూ సుధీర్ఘ రాజకీయ చరిత్ర, నిజాయితీకి నిర్వచనంగా నిలిచిన నాయకులు చంద్రబాబు నాయుడుని త్వరగా కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకుననట్లు తెలిపారు.

నగరి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని, ఆరోగ్యంగా వుండాలని కోరుతూ శనివారం నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో నగరి ఓం శక్తి ఆలయంలో, అయ్యప్పస్వామి ఆలయంలో చంద్రబాబుపేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌సివి నాయుడు మద్దతు

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు నుంచి త్వరగా రావాలని, రిలే నిరాహార దీక్ష శనివారం నియోజవర్గస్థాయి నాయకులు కార్యకర్తలతో కలిసి నగరిలో గాలి భాను ప్రకాష్ చేపట్టిన నియంతపై పోరాటంలో మేము సైతం నిరాహార దీక్షలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, సంఘీభావం ప్రకటించి దీక్షలో పాల్గొన్నారు. జనసేన తరపున జనసేన చిత్తూరు జిల్లా కార్యదర్శి స్వామినాథన్ , గుండ్రాజు కుప్పం నాయకులు చిన్నరాజు కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు.

ఎస్ఆర్ పురం: నారా చంద్రబాబు నాయుడు రాజకీయ కుట్రలో భాగంగా అక్రమ కేసులో అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తూ ఎస్ఆర్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి, ఆలయ చైర్మన్ బాలాజీ నాయుడు, ఆలయ వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు సమక్షంలో శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, పుల్లూరు బాబు, వేమన నాయుడు, సిద్దయ్య శెట్టి, కుమార్, ప్రధాన కార్యదర్శి పొన్న దామోదర్ పాల్గొన్నారు.

పలమనేరు: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని టిడిపి నాయకులు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మేము సైతం బాబుతోనే నినాదంతో చేపట్టిన రిలేదీక్షలు శనివారం 4వ రోజూ కొనసాగాయి. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దశరథాచారి, సీనియర్ నాయకులు ఆర్‌వి.బాలాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు నాగరాజు, హనీఫ్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నేతలు గంగాధర నెల్లూరు నీవానది నుండి ఆల్లియెల్లమ్మ గుడి వరకు భారీ ఎత్తున కాగడాలతో ర్యాలీగా తరలివచ్చి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గుడివద్ద టెంకాయలు కొట్టి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్, రాష్ట్ర ప్రభావశీలుల కమిటీ మెంబర్ చిట్టిబాబు నాయుడు పాల్గొన్నారు.

రామకుప్పం: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ.. ఆయన విడుదల అయంత వరకు నిరాహార దీక్షలు ఆగవని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు.

పేదలకు అన్నదానం చేస్తున్న దాతలు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి- కార్వేటినగరం:కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదుకు నగరానికి చెందిన ఆర్‌కె గోపి కుటుంబసభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

మండల వైసిపి కన్వీనర్‌గా మోహన్ రెడ్డి

ప్రజాశక్తి- గంగవరం: మండలం వైసిపి కన్వీనర్‌గా ఆర్.మోహన్‌రెడ్డిని రెండోసారి ఎంపిక చేసినట్లు శనివారంలో ప్రకటనలో తెలిపారు. మోహన్ రెడ్డి గతంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి రెండోసారి కూడా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు మండల నాయకులకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మిథున్ రెడ్డికి శాసనసభ్యులు వెంకటయ్య గౌడ్ గారికి కతజ్ఞలు తెలిపారు.

ఓజోన్ పొర సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- నగరి : ఓజోన్ పొరను రక్షించుకోవడం అందరి బాధ్యతని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ అన్నారు. శనివారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎకో క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి పోస్టర్ ప్రదర్శన చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొరను రక్షించుకోవడం మనందరి బాధ్యతని లేకుంటే ఈ భూమిపై జీవం అన్నదే ఉండదన్నారు. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం బలమైన చట్టాలు తేవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, స్వాతి, శ్రీలక్ష్మి, పంకజ, రేవతి, ఉమామహేశ్వరి, మునికుమారి పాల్గొన్నారు.

కార్వేటినగరం: వాతావరణంలోని కాలుష్యం కారణంగా ఓజోన్ పొరను కాపాడుకోవచ్చని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి తెలిపారు. శనివారం ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓజోన్ గురించి కెమిస్ట్రీ, ఫిజిక్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అధ్యపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ ధనంజయ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: శిలాజ ఇంధనాలు వాడరాదని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు షంషేర్ ఖాన్, విజయ కుమారి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు వేణురెడ్డి, వెంకటస్వామి, దేవకి, అన్నపూర్ణా దేవి, విజయ కుమారి, జయప్రకాష్, కేశవులు, వెంకటరమణ, శుభలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు.

వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, యం.కొత్తూరు గ్రామంలో వ్యాధినిరోధక టీకాలను ఆరోగ్య విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం వలన క్షయ, కోరింత దగ్గు, ధనుర్వాతం, పొంగు మొదలగు వాటినుండి కాపాడవచ్చు అని తెలిపారు. అలాగే గర్భవతులకు టీకాలు వేయడం వలన దనుర్వాతం, రక్తహీనత నుండి కాపాడవచ్చు తెలిపారు. సూపర్ వైజర్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది సుజాత, ఎంఎల్ హెచ్‌పి పూర్ణ, ఆశా కార్యకర్త ధనకోటి పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

బి.మునేగౌడా మరియు యం.అబ్దుల్ బారి మధ్యన జరిగిన నివేశ స్థలం విక్రయ పత్రం దారిపోయినది. వి.కోటకు చెందిన బి.మునేగౌడా అను అతను యం. అబ్దుల్ బారి అను వారికి 07-05-2009 న వి.కోట పట్టణంలోని సర్వే నెం.206లోని నివేశ స్థలాన్ని విక్ర యించారు.అదే తేదిన పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కూడా చేసుకున్నారు. ఆ స్థలా న్ని మొదట బి.మునేగౌడా, యం.అబ్దుల్ బారి నుంచి కొని, మరలా వారికే విక్రయించి మరలా వారి నుంచి కొన్నారు. ఈ మూడు ట్రాన్జక్షన్లు కూడా పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టరు చేయబడి ఉన్నాయి.ఇందులో రెండవ ట్రాన్జక్షన్ అయిన డాక్యు మెంట్ నెం.1253/2009గా గల పత్రమును దారబో సుకున్నారు. దారపోయిన పత్రానికి చెందిన నకలు ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి పొందివున్నారు. కావున సదరు ఒరిజినల్ పత్రం ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు చేరవేయగలరు.సదరు పత్రం/ఆస్థి మీద అభ్యంతరాలు ఏమైనా ఉంటే 15 రోజుల లోపల ఈ క్రింది చిరునామా నందు తెలుపగలరు.

చిరునామా: ఆర్.రఫీవుల్లా బి.ఎ,
ఎల్.ఎల్.బి. అడ్వకేట్ నోటరి, యం.బి.టి రోడ్డు,
పలమనేరు-517408, చిత్తూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్.